భద్రత గృహ కల్పనేనా?

ప్రమాదకరంగా మారిన రాజీవ్ గృహకల్ప భవనాలు

పెచ్చులూడిన వైనం..

గోడల పరిస్థితి ఇదీ...



పాకురు పట్టి.. మొక్కలు మొలిచి..

మున్నేటి వరద ఖమ్మం గ్రామీణం మండలం సాయికృష్ణనగర్‌లోని రాజీవ్ గృహకల్పను పలుమార్లు ముంచెత్తింది. ఇక్కడి నిర్మాణాలు 18 బ్లాక్‌లుగా చేపట్టగా.. ప్రస్తుతం 768 కుటుంబాలు నివసిస్తున్నాయి. భవనాల గోడల పటిష్ఠత దెబ్బతినగా. ఇటీవల వరదలతో అక్కడి కుటుంబాల్లో రెట్టింపు ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యపై తహసీల్దార్ రాంప్రసాద్‌ను 'ఈనాడు' వివరణ కోరగా.. ఇంజినీరింగ్ అధికారులతో నిర్మాణాల పటిష్ఠతపై పరీక్షలు చేపట్టి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. – ఈనాడు, ఖమ్మం

మీకు ఇల్లుందా?

జిల్లాలో గోప్యంగా ఇంటింటి సర్వే

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

'మీకు సొంత ఇల్లుందా... పైకప్పు రేకులా.. గడ్డి గుడిసెనా.. సిమెంట్ స్లాబ్ ఇల్లా... సొంతదా. , అద్దె ఇల్లా... ఒక ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయి..' ఇలాంటి అంశాలతో గ్రామ పంచాయతీ కార్యదర్శులు జిల్లావ్యాప్తంగా రెండు రోజుల నుంచి గోప్యంగా సర్వే నిర్వహిస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో సర్వే పూర్తి చేసి సమగ్ర నివేదిక సిద్ధం చేయనున్నారు.

జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన వారి వివరాలు సేకరించేందుకు అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియను అన్ని గ్రామాల్లోనూ నిర్వహించాలని, గోప్యంగా ఉంచాలని ఇటీవల కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. దీంతో ఆర్బాటం లేకుండా వివరాలు సేకరిస్తున్నారు. మున్సిపల్ అధికారులు సైతం తమ పరిధిలో ఈ వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.

ముందుగా సేకరణ..: అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల హామీ ఇచ్చింది. ఆరు గ్యారంటీల్లోనూ దీన్ని చేర్చింది. ఈ క్రమంలో దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో అర్హులకు ఇళ్లు మంజూరు చేసే అవకాశం ఉంది. దీంతో ముందుగానే అర్హులను గుర్తించేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటి వరకు గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రెండు పడకల గదుల ఇళ్లు ఎన్ని ఉన్నాయి? వాటిని ఎవరికి కేటాయించారు? లబ్ధిదారులే ఆ ఇళ్లలో నివసిస్తున్నారా? లేదా? అనే వివరాలను ప్రస్తుతం సేకరిస్తున్నారు. అందుబాటులో ఉన్న ఇళ్లను వరద బాధితులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది.

వివరాలు సరిపోల్చుకుని.. ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటరీకరణ చేశారు. ఆ దరఖాస్తుల్లో తమకు ఏం కావాలో ప్రజలు పేర్కొన్నారు. ఆధార్ వివరాలూ నమోదు చేశారు. ఈ సమాచారాన్ని ప్రస్తుతం చేస్తున్న సర్వే వివరాలతో సరిపోల్చుకుని నిజమైన అర్హులను గుర్తించే కసరత్తు చేపడతారని తెలుస్తోంది.

ఈ సారీ నిర్లక్ష్యం చేస్తే.. బియ్యం బంద్

ఈనాడు డిజిటల్, కొత్తగూడెం, న్యూస్‌టుడే ఖమ్మం, కలెక్టరేట్

● ఇంకా ఈకేవైసీ చేయని లబ్ధిదారులు 4.4 లక్షల మంది

పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. తరచూ క్వింటాళ్ల కొద్దీ బస్తాలు, లారీల కొద్దీ లోడ్లు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలో అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు, అర్హులకే బియ్యం అందేలా చూసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే రేషన్ కార్డులకు 'ఈ కేవైసీ (ఎలెక్ట్రానిక్- నో యువర్ కస్టమర్)'ని తప్పనిసరి చేసింది. ఈ ప్రక్రియ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకే రేషన్ అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏదైనా కుటుంబంలో ఒక లబ్ధిదారు ఈ కేవైసీ ప్రక్రియ చేయించకుంటే, వారి పేర్లను కార్డులోంచి తొలగించనున్నారు. ఇందుకోసం విధించిన గడువును ప్రభుత్వం తాజాగా మళ్లీ పొడిగించింది. నెలాఖరుతో ముగియనున్న తేదీని డిసెంబరు 31 వరకు పెంచింది. మరోసారి ఈ అవకాశం ఉండబోదని, నిర్లక్ష్యం చేసిన లబ్ధిదారులు ఆ తర్వాత రేషన్ పొందలేరని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

గడువు పెంచుతారని..

ఈ కేవైసీ నమోదు కార్యక్రమం గత భారాస ప్రభుత్వ హయంలో మొదలైంది. ఇప్పటికీ ఈ ప్రక్రియ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వంద శాతం పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. కేవలం మూడోవంతు మంది మాత్రమే ప్రక్రియ పూర్తిచేసుకున్నారు. ఖమ్మం జిల్లాలో ఈ ప్రక్రియ 80 శాతం పూర్తికావచ్చింది. భద్రాద్రి జిల్లాలో 2 లక్షలు, ఖమ్మం జిల్లాలో మరో 2.4 లక్షల మంది ఇంకా ఈకేవైసీకి నోచుకోలేదు. ప్రభుత్వం గడువు పొడిగిస్తుందనో, ఇతర కారణాలతోనే చాలామంది లబ్ధిదారులు ఇన్నాళ్లూ నిర్లక్ష్యం చేస్తున్నారు.

ఎందుకింత జాప్యం?

- ఎక్కువ మందికి ఆధార్ నవీకరణ, బయోమెట్రిక్ వంటి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి.
- గత పదేళ్లలో చాలామంది చనిపోయారు. వారి వివరాలు అప్‌డేట్ చేయలేదు.
- యువతులు వివాహాలు చేసుకుని వెళ్లిపోయారు. కొత్త కాపురాలు పెట్టిన వారికి కార్డులే మంజూరు కాలేదు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వంటి మన్యం ప్రాంతంలో లబ్ధిదారుల్లో కొందరికి అవగాహన కొరవడి జాప్యమవుతోంది.
- ఇదే క్రమంలో లబ్ధిదారుల పేరుతో కొందరు డీలర్లు రేషన్ నిల్వలు పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలున్నాయి.
- క్షేత్రస్థాయిలో పలు సమస్యలున్నప్పటికీ, కొత్త కార్డుల్లేకున్నా రేషన్ బియ్యం పంపిణీ ఆహార భద్రత (ఎఫ్ఎస్‌సీ) కార్డుల ఆధారంగా యథావిధిగా కొనసాగుతోంది.

'ప్రభుత్వం ఈకేవైసీకి ఈ ఏడాది చివరి వరకు ఇచ్చింది. ప్రతి ఒక్క లబ్ధిదారుడు తమ రేషన్ దుకాణ డీలరును సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలి. ఆధార్‌కు సంబంధించి సమస్యలుంటే ముందే పరిష్కరించుకోవాలి. ఈ సారీ గడువు మీరే వరకు నిర్లక్ష్యం చేస్తే మాత్రం.. బియ్యంతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించే విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయి.' -రుక్మిణీదేవి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, భద్రాద్రి

భద్రాద్రి	రేషన్ కార్డులు	లబ్ధిదారుల సంఖ్య	ఈ-కేవైసీ పూర్తయినవారు
కొత్తగూడెం	2,93,282	8,00,000	6,00,000
ఖమ్మం	4,11,250	12,00,000	9,60,000

ఫుట్‌బాల్ క్రీడాకారులకు సాయం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా ఫుట్‌బాల్ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తూ పలు ప్రతిష్ఠాత్మక పోటీల్లో పాల్గొన్న బాలికలు, మహిళా క్రీడాకారిణులను జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యదర్శి ఆదర్శ్ ఇతర సభ్యులు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసి తాము సాధించిన విజయాలు, సాధనా ప్రస్థానాన్ని అధికారికి వివరించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, రూ.1.50 లక్షలు చెక్కు చేతికిచ్చి క్రీడాకారులకు దుస్తులు, బూట్లు ఇప్పించాలని చెప్పారని కార్యదర్శి తెలిపారు.

లక్ష్యం ఘనం.. పనుల్లో అలసత్వం

రూ.4.50 కోట్ల వ్యయం. లక్ష్యం.. వైరా సమీకృత శాఖాహార, మాంసాహార మార్కెట్ నిర్మాణం. పనులు ప్రారంభం నాలుగేళ్ల క్రితం. కానీ, పురోగతి పడకేయడంతో నేడు పరిస్థితి అధ్వానంగా తయారైంది. సుమారు 100 గదులు నిర్మించాలన్న ధ్యేయంతో అప్పటి వరకు చిరువ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించారు. నిర్మాణంపై మాత్రం దృష్టిపెట్టడంలేదు. ఈ విషయమై పురపాలక కమిషనర్ చింతా వేణు వివరణ కోరగా... అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణంపై అధికారులకు నివేదించినట్లు తెలిపారు. – వైరా, న్యూస్‌టుడే

తల్లీపిల్లల దవాఖానాలో.. దుర్వాసన నుంచి విముక్తి!

మాతాశిశు ఆరోగ్య కేంద్రం వద్ద బిగిస్తున్న పైపులు

స్పందనకు వందనం

ఖమ్మం జిల్లా సర్వజన ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మరుగుదొడ్ల వద్ద లీకేజీలు, పరిశుభ్రత సమస్యపై జూన్ 2న 'ఈనాడు'లో కథనం ప్రమరితమైంది. దీంతో ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. వలుచోట్ల లీకేజీల నివారణకు పైపులైన్ పనులు, సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించేందుకు రూ.30 లక్షలు మంజూరు చేశారు. 'అంతర్గత పైపులైన్ నిర్మాణాల పనులు మొదలయ్యాయి. ఆ తర్వాత మూత్రశాలలు, మరుగుదొడ్లలో పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు' తెలంగాణ వైద్య సదుపాయాలు, అభివృద్ధి సంస్థ సాంకేతిక సహాయకులు సి.ఎస్. వికాస్ 'ఈనాడు'తో పేర్కొన్నారు. –ఈనాడు, ఖమ్మం

మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మామునూరి రాజేశ్వరరావు, ఆర్‌వీఎస్‌ఎన్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలోని డీపీఆర్సీ భవనంలో ఆదివారం ఎన్నిక నిర్వహించారు. అసోసియేట్ అధ్యక్షుడిగా జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వాణిశ్రీ, చంపల్‌రాజు, వెంకటేశ్వరరావు, కోశాధికారిగా బి.శ్రీకాంత్, ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకునారు. ఎన్నికల అధికారిగా ఎస్‌టీఓ మోదుగు వేలాద్రి వ్యవహరించారు. ఈ కమిటీ మూడేళ్లు కొనసాగుతుంది. ఎన్నికల పరిశీలకులు మల్లవరపు రాజేశ్, రాష్ట్ర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, నందకుమార్, సంఘం పూర్వాధ్యక్షుడు నడింపల్లి వెంకటపతిరాజు, ఎంపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రాజేశ్వరరావు, గుప్తాలను అభినందిస్తున్న ఉద్యోగులు

హెచ్.ఎం.ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా వీరస్వామి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాయల వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం నిర్వహించిన ఈ ఎన్నికల కార్యక్రమానికి ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.సోమశేఖరశర్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా నూతన కార్యవర్గానికి ప్రధాన కార్యదర్శిగా బుగ్గినేని నాగేశ్వరరావు, కోశాధికారిగా దామల పుల్లయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్‌గా ఎ.శైల, ఆర్.వెంకట్రావు, జి.శ్రీనివాస్, సీహెచ్ సుధాకర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.రాజగంగారెడ్డి, గిరిధర్ వ్యవహరించారు.

కొలిక్కి వచ్చిన 'సాగర్' కాల్వ గండి పనులు



కాంక్రీట్ గోడకు ఇరువైపులా కొనసాగుతున్న కట్ట పటిష్ఠత పనులు

కూసుమంచి, న్యూస్‌టుడే: పాలేరు జలాశయానికి ఎగువన సాగర్ ఎడమ కాల్వ 133.600 కిలోమీటరు వద్ద పడిన గండి పూడ్చే పనులు పూర్తికావచ్చాయి. ఎస్కేప్ రెగ్యులేటర్ (రంగుల బ్రిడ్జి) సమీపంలో ఈ నెల 1న వరద కారణంగా 45 మీటర్ల మేర లైనింగ్‌తో సహా కట్ట తెగిపోయింది. పునర్నిర్మాణ పనుల్లో భాగంగా అడుగున బండపై రంధ్రాలు వేసి, ఇనుప రాడ్లను అమర్చి 45 మీటర్ల కాంక్రీట్ గోడ నిర్మాణం చేపట్టారు. ఈ పనులు పూర్తయ్యాయి. అడుగున 2.6 మీటర్ల వెడల్పు, పైఅంచున 0.6 మీటర్ల వెడల్పుతో నిర్మాణం చేపట్టారు. గోడ ఇరువైపులా పటిష్ఠత పనులు చేపడుతున్నారు. లోపలి భాగాన పాలిథిన్ కవర్‌ను ఏర్పాటు చేయగా, పాలేరుకు సాగర్ జలాల సరఫరా నిరాటంకంగా సాగుతోంది. వెలువలి వైపు పనులు రెండ్రోజుల్లో పూర్తి కానున్నాయని, తర్వాత 6 వేల క్యూసెక్కుల నీటి విడుదల పెంచొచ్చని డీఈఈ మధు తెలిపారు.

ఉపకార వేతన మార్గదర్శకాల సవరణ

ఖమ్మం సంక్షేమవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో అర్హులైన ఎస్సీ విద్యార్థుల పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాల నమోదుకు కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను తీసుకువచ్చిందని, విద్యార్థులు గమనించి ఇ-పాస్ వైబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు కె.సత్యనారాయణ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. అర్హుడైన విద్యార్థి పేరు ఎస్ఎస్‌సీ మెమోలో ఉన్న విధంగానే ఆధార్‌లో ఉండాలని, ఆదాయ పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల వరకు పెంచారని తెలిపారు. పది మెమోలో వివరాలు, ఆధార్ కార్డు వివరాలతో సరిపోలిన తరువాతే తాత్కాలిక 12 అంకెల ఇ-పాస్ ఐ.డి. ఇస్తారని తెలిపారు. వివరాలు సరిపోలకపోతే మీసేవా కేంద్రంలో ఆధార్ వివరాలు సరి చేసుకోవాలన్నారు.

కుక్కల లెక్క తేలింది!

చింతకాని, న్యూస్‌టుడే

వీధి కుక్కల స్వైరవిహారం పల్లె, పట్టణమన్న తేడా లేకుండా ఏ వీధిలో చూసినా హడలెత్తిస్తోంది. పురపాలకాల్లో కొద్దోగొప్పో నిధులు ఉండటంతో కుక్కల నియంత్రణకు శస్త్రచికిత్సలు చేస్తున్నారు. పల్లెల్లో నిధుల్లేక, సిబ్బందిలేమితో స్టెరిలైజేషన్ ఊసే లేదు. దీంతో శునక సంతతి అంతకంతకూ పెరిగిపోతోంది. ఇటీవల రాష్ట్రంలో రోజుల వ్యవధిలో పదుల సంఖ్యలో చిన్నారులు వీధి శునకాల కర్కశ దాడిలో చనిపోవటంతో న్యాయస్థానాలు ఆగ్రహించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాల్లో వీధి కుక్కల బెడద నివారణపై దృష్టి సారించింది. ఇటీవల చేపట్టిన సర్వేలో వాటి లెక్కతేల్చారు. ఆడ, మగ కుక్కల వారీగానూ వివరాలు గుర్తించారు. మండలాల వారీ గణన వివరాలను జిల్లా అధికారులకు అందజేశారు. త్వరలో సంతతి నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

● త్వరలో పల్లెల్లో శస్త్రచికిత్సలు

ఇదీ.. సంగతి

- సర్వే జరిగిన గ్రామాలు: 589
- గుర్తించిన వీధికుక్కలు: 22,350
- అత్యల్పంగా వేంసూరు మండలంలో: 233
- అధికంగా కూసుమంచి మండలంలో: 1,873

ఒక్క రోజులో లెక్కింపా?

ఇటీవల జరిగిన 'స్వచ్ఛదనం.. పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా, జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో వీధికుక్కల గణన చేపట్టారు. కేవలం ఒక్క రోజులోనే లెక్కింపు పూర్తిచేయటం గమనార్హం. చిన్న గ్రామాల్లో 5నుంచి 10, పెద్ద గ్రామాల్లో సుమారు 100 వరకు ఉన్నట్లు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో గణనలో శాస్త్రీయతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ప్రస్తుతం తేల్చిన సంఖ్యకు రెండు, మూడు రెట్లు అధికంగా కుక్కలుంటాయని అంచనా.

పశుసంవర్ధక శాఖ సహకారంతో..

స్టెరిలైజేషన్, జంతు సంరక్షణ కేంద్రాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకున్నదంటూ గత పాలక వర్గాలు చేతులెత్తేశాయి. ప్రభుత్వ తాజా నిర్ణయం నేపథ్యంలో గ్రామాల్లో త్వరలో వీధి కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలతోపాటు సంతానోత్పత్తి జరగకుండా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో ప్రక్రియ పూర్తి చేస్తామని పంచాయతీ అధికారులంటున్నారు.

★ స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇటీవల శునకాల గణన చేపట్టాం. ప్రభుత్వ సూచనల మేరకు పశు సంవర్ధక శాఖతో కలిసి సంయుక్తంగా టీకాలు వేసే కార్యక్రమం చేపడతాం.' - ఆశాలత, డీపీఓ

ఏపీబీబీఎఫ్ అధ్యక్షుడిగా స్వామి రమేశ్

ఖమ్మం న్యాయవిభాగం: అఖిల భారత బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఖమ్మంకు చెందిన సీనియర్ న్యాయవాది స్వామి రమేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. నగరంలో ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో పలు రాష్ట్రాల అసోసియేషన్ల ప్రతినిధులు హాజరుకాగా, రమేశ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయవాదులు దండా సుధాకర్‌రావు, గొల్లపూడి రామారావు, కోనా చంద్రశేఖర్‌గుప్తా, బూర్లె వెంకటేశ్వర్లు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

(c) eenadu

మాట్లాడుతున్న సీసీఎఫ్ డి.బీమానాయక్

కొత్తగూడెం, భద్రాచలం కబడ్డీ మ్యాచ్

క్రీడలతో మానసికోల్లాసం: సీసీఎఫ్

☆ కొత్తగూడెంలో జోనల్ స్థాయి ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్-2024 ప్రారంభం

కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: మానసిక ఉల్లాసం, స్నేహపూర్వక వాతావరణానికి క్రీడలు ఉపయోగపడతాయని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డి.బీమానాయక్ అన్నారు. కొత్తగూడెంలో ఆదివారం ఏర్పాటు చేసిన భద్రాద్రి జోనల్ స్థాయి ఫారెస్ట్ స్పోర్ట్స్ మీట్-24కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జోనల్‌లోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఉన్నత స్థాయి నుంచి కింది స్థాయి అటవీ ఉద్యోగులు ఇలా ఒక్క చోట చేరి క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా అటవీశాఖాధికారి కిష్టాగౌడ్ మాట్లాడుతూ నిత్యం ప్రకృతితో మమేకమై విధులు నిర్వహించే అటవీ ఉద్యోగులకు ఈ క్రీడలు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీల్లో ఐదు జిల్లాలకు చెందిన 534 మంది క్రీడాకారులు పాల్గొనగా మొదటి రోజు వాలీబాల్, రన్నింగ్, షెటిల్, షాట్ పుట్ తదితర క్రీడలను నిర్వహించారు. ఖమ్మం, మహబూబాబాద్, హనుమకొండ, వరంగల్ డీఎఫ్‌వోలు సిద్ధార్థ విక్రమ్‌సింగ్, బత్తుల విశాల్, బి.లావణ్య, అంజు అగర్వాల్, వరంగల్, పాల్వంచ డీసీఎఫ్‌లు కృష్ణమాచార్య, దామోదర్ రెడ్డి, భద్రాచలం, మణుగూరు, వైల్డ్‌లైఫ్ కన్జర్వేసాని, గూడురు, సత్తుపల్లి, కొత్తగూడెం ఏసీఎఫ్‌లు సుజాత, మొహియుద్దీన్, బాబు, చంద్రశేఖర్, మంజుల, కోటేశ్వరరావు ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలు ప్రారంభం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి పాఠశాల క్రీడలు ఆదివారం ఖమ్మం పటేల్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. అథ్లెటిక్స్, పుట్‌బాల్, హ్యాండ్‌బాల్, నెట్‌బాల్ అంశాలకు పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ అంశంలో కూసుమంచి, మధిర, సత్తుపల్లి, వైరా, ఖమ్మం నార్త్, సౌత్ ఒక్కో జోన్ నుంచి 60 మంది చొప్పున 360 మంది బాలబాలికలు పాల్గొన్నారు. పుట్‌బాల్, హ్యాండ్‌బాల్, నెట్‌బాల్ అండర్ 14, 17 బాల బాలికలకు ఎంపికలు నిర్వహించి జిల్లా జట్లను సిద్ధం చేశారు. కార్యదర్శి నర్సింహమూర్తి, అథ్లెటిక్స్ శిక్షకుడు గౌస్, సంఘం సభ్యులు, జిల్లా పుట్‌బాల్, నెట్‌బాల్, హ్యాండ్‌బాల్ సంఘాల సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తోడ్పాటు అందించారు. తొలి రోజు జరిగిన పోటీల్లో ప్రభుత్వ గురుకులాలకు చెందిన బాల, బాలికలు రాణించారు.

లాంగ్ జంప్ చేస్తున్న బాలుడు

అవతార దర్శనం..

భద్రాచలంలో 4 నుంచి దసరా ఉత్సవాలు

తెలుగువారి ప్రధాన పండగల్లో విజయదశమి ముఖ్యమైంది. ఏటా దసరా వేడుకలు ఘనంగా జరుపుకొంటారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తారు. అక్టోబరు 4వ తేదీ నుంచి దశమి వేడుకలు మొదలవుతాయి. అమ్మవారు రోజుకో అవతారంలో దర్శనమిస్తారు. సంబంధిత ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి రమాదేవి పర్యవేక్షిస్తున్నారు. ఈసారి గోత్రనామాల పూజతోపాటు, దసరా రోజు పట్టాభిషేకం చేయించే అవకాశం కల్పించారు. ఉత్సవాల్లో రామాయణ పారాయణం కొనసాగనుంది. 12న శ్రీరామలీల, రావణ వధ ఘట్టం, శమీపూజ ప్రత్యేకంగా నిలవనున్నాయి.

– భద్రాచలం, న్యూస్‌టుడే

ఆదిలక్ష్మీ పాలయమాం

అక్టోబరు నాలుగున అమ్మవారు ఆదిలక్ష్మి అవతారంలో దర్శనమిస్తారు. లక్ష్మ అంటే గుర్తు అని అర్థం. భగవంతుణ్ని గుర్తించడానికి ప్రధాన లక్షణమైన అమ్మకు లక్ష్మీ అని పేరు. భగవద్ తత్వాన్ని లక్ష్మీ అమ్మతోనే గుర్తించగలగడంతో అమ్మకు లక్ష్మీ అని పేరు సార్థకమైంది.

విజయలక్ష్మి దేవి

విజయలక్ష్మీ రూపంలో అమ్మవారి దర్శనం ఉంటుంది. జ్ఞానేశ్వరీ విజయప్రదా అని కీర్తిస్తారు. విజయం అంటే కేవలం యుద్ధ విజయం మాత్రమే కాదు. అన్ని రంగాల్లో విజయాన్ని ప్రసాదిస్తుందని అర్థం. ఆయా రంగాల్లోని విజయులను చేస్తుందనే విశ్వాసం ఉంది.

ధాన్యలక్ష్మి అవతారం

ధాన్యలక్ష్మీ అవతారం 8న ఉంటుంది. ధనధాన్య కరీం సిద్ధిం అంటూ కీర్తిస్తుంది పురాణం. అన్ని రకాల ధాన్యాన్ని ప్రసాదించేది అమ్మే. ఈ రూపంలో ఆరాధిస్తే బాధలు తొలగుతాయని భక్తులు నమ్ముతారు. వానలు కురిసి సస్య శ్యామలం అవుతుందని దని విశ్వాసం.

హే సంతానలక్ష్మి

అమ్మ సంతానలక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. సకల చరాచర జగత్తు అంతా ఆ అమ్మ సంతానమే. అందుకే ఈ అమ్మకు సంతానలక్ష్మి అని పేరు. ఈ రూపంలో ఆరాధిస్తే అవరోధాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం.

గజలక్ష్మీ కరుణించు!

గజలక్ష్మీ అవతారం ఉంటుంది. ఈ రూపంలో ఆరాధిస్తే మహా సంపద కలుగుతుందని శాస్త్రం చెబుతోంది. అవతారంలో ఆరాధించే దేవేంద్రుడు త్రైలోక్యాధిపత్యాన్ని సాధించి నట్లు పురాణంలో ఉంది.

ధనలక్ష్మీ కటాక్షం

ధనలక్ష్మీ అమ్మవారి దర్శనం ఉంటుంది. ధనమూల మిదం జగత్ అంటారు. ధనం అంటే కేవలం డబ్బు మాత్రమే కాదు. విద్య, బలం, కీర్తి వంటివన్నీ ధనమే. విద్యా ధనం, హిరణ్య ధనం, శక్తి ధనం. ఈ మూడు విధాలైన ధనాన్ని ప్రసాదించే అమ్మకు ధనలక్ష్మీ అని పేరు.

ఐశ్వర్యలక్ష్మి 10

ఐశ్వర్యం అంటే శాసనపరమైన శక్తి సామర్థ్యాలు అని అర్థం. అఖిలాండ కోటి బ్రహ్మాండాలకు శాసకురాలు అమ్మ. ఈ రూపంలో అమ్మను ఆరాధిస్తే శాసకత్వం, వాక్కుకు ప్రభావం, అనంత ఐశ్వర్యం కలుగుతాయని శాస్త్రం.

వీరలక్ష్మి 11

ఈ అమ్మ మన దారిద్ర్యాన్ని, అన్ని రకాల ఉపద్రవాలను పారదోలే వీరత్వం గల అమ్మ. త్రిమూర్తులకు సైతం సాధ్యంకాని మహిషాసురుని, ముగ్గురమ్మల శక్తి స్వరూపమైన వీరలక్ష్మిగా ఆవిర్భవించి సంహరించింది.

మహాలక్ష్మి 12

ధనం, ధాన్యం, సంతానం, విద్య, అధికారం, వీరం, విజయం, ఐశ్వర్యం.. ఇలా మనిషికి అవసరమైన అష్టైశ్వర్యాలను ప్రసాదించడానికి అష్టలక్ష్మి రూపాలను ధరించిన అమ్మ కరుణా స్వరూపమైన తన నిజరూపంలో అందర్నీ అనుగ్రహిస్తుంది.

ఆధ్యాత్మిక శోభితం

శునకాల సంతతి ఆగాలి గనక!

ఖమ్మం నగరపాలకంలో కుక్కల బెడద నివారణ చర్యలు కొనసాగుతున్నాయి. వార్డుల్లో సంచరించే శునకాలను అసోం నుంచి రప్పించిన బృందాలతో పట్టించి.. అనంతరం రోటరీనగర్‌లోని సంరక్షణ కేంద్రంలో సంతతి నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు. ఆపరేషన్ల అనంతరం కుక్కల సంరక్షణకు అక్కడి కేంద్రంలో నగరపాలక అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- ఈనాడు, ఖమ్మం

పాతాళ గంగ.. ఉబికి దూకంగా..!

చర్ల మండల పరిధిలోని జంగాలపల్లి గుట్ట దారిలోని పల్లె ప్రకృతి వనంలో వేసిన బోరు నుంచి జలం ఇలా ఉబికి వస్తోంది. పలువురు ఆశ్చర్యంగా తిలకిస్తున్నారు. చెంతనే తాలిపేరు ఉండటంతో నది పరీవాహక నీటి మట్టం.. బోరు స్థాయికి సమానంగా ఉండటంతో ఇలా నీరు ఉబికి వస్తోందని గ్రామీణ తాగునీటి విభాగం ఏఈ రాము తెలిపారు. గుట్ట నుంచి వచ్చే జలం సైతం దీనికి తోడై ఇలా నీరు వస్తోందన్నారు.

- చర్ల, న్యూస్‌టుడే

నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి

కొణిజర్ల, న్యూస్‌టుడే: నీటితొట్టెలో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన కొణిజర్లలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చింతల వెంకటకృష్ణ, సమతలకు తరుణ్‌సాగర్, 13 నెలలు ఉన్న మనస్విక సంతానం. సాయంత్రం సమయంలో ఇంట్లో వాళ్లు భోజనం చేస్తుండగా వారితో అంతసేపు సందడి చేసిన పాప ఆడుకుంటూ ఇంటి బయటకు వచ్చింది. ఆడుకుంటూ ఇంటి ఆవరణలో నీటి అవసరాల కోసం ఒకవరతో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలో పడింది. భోజనం పూర్తయిన తర్వాత బయటకు వచ్చి చూసిన కుటుంబ సభ్యులకు పాప కనపడకపోవడంతో అల్లాడిపోయారు. తీరా నీటితొట్టెలో ఉండటంతో బయటకు తీసి పరుగున స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

మనస్విక

చెడు ప్రచారం చేస్తున్నాడనే కోపంతో దివ్యాంగుడి హత్య

కామేపల్లి, న్యూస్‌టుడే: గోవింద్రాలలో దివ్యాంగుడి హత్యకేసులో ఇద్దరు నిందితులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాతలింగాల స్టేజీ వద్ద ఎస్సై సాయికుమార్‌తో కలసి ఆదివారం వాహన తనిఖీలు చేస్తుండగా, గోవింద్రాల వైపు నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న ఆ గ్రామానికి చెందిన సభావత్ మల్సూర్, లకావత్ సుమన్‌లు పట్టుబడ్డారు. వారిని తనిఖీ చేయగా దుస్తులపై రక్తపు మరకలు కనిపించాయి. దీంతో అదుపులోకి తీసుకుని విచారించగా, ఈ నెల 26న రాత్రి గ్రామానికి చెందిన ఆలోతు భావ్‌సింగ్‌ను హతమార్చింది తామేనని ఒప్పుకొన్నారు. 'ఇంట్లోని వ్యక్తులను బాగా చూసుకోవడం చేతగాదు. కానీ, ఇతర మహిళలతో చెడు సంబంధాలు కొనసాగిస్తున్నారు' అని తమపై చెడుగా ప్రచారం చేయడం వల్లే ఇలా చేశామని అన్నారు. ఐదు రోజుల క్రితం గ్రామం సమీపంలో భావ్‌సింగ్‌కు బాగా మద్యం తాగించామని, తర్వాత రాయి, కర్రతో కొట్టి హత్య చేశామని చెప్పారు. రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, హత్యకు పాల్పడిన నిందితులను ఖమ్మం న్యాయస్థానంలో హాజరుపర్చామని సీఐ తెలిపారు.

తల్లి హత్యోదంతంలో అరెస్టై.. అంత్యక్రియలకు హాజరై..

బోనకల్లు, న్యూస్‌టుడే: తల్లిని హత్య చేసిన కేసులో అతను నిందితుడు. దీంతో పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఒక్కడే కొడుకు కావటంతో అతని చేతుల మీదుగా అంత్యక్రియలు నిర్వర్తించేందుకు అనుమతించాలని స్థానికులు అభ్యర్థించారు. ఎట్టకేలకు పోలీసు కాపలా నడుమ మాతృమూర్తి అంత్యక్రియలు పూర్తిచేసి తిరిగి కటకటాలపాలయ్యాడు.

బోనకల్లు మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం రాత్రి తాటి కొండ పాపయ్య అనే వ్యక్తి మద్యం మత్తులో తన తల్లి మార్తమ్మను హత్య చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు పాపయ్యను అరెస్టు చేశారు. ఆదివారం అతని చేతుల మీదుగా తల్లి అంత్యక్రియలు పూర్తి చేయించి తిరిగి అదుపులో తీసుకున్నారు. తల్లి హత్యోదంతంలో అరెస్టై, ఆమె అంత్యక్రియలకు హాజరై, తిరిగి స్టేషన్‌కు చేరిన ఘటనలను స్థానికులు ఆశ్చర్యంగా చూశారు.

ఐఈడీ పేలి ఐదుగురు జవాన్లకు గాయాలు

చర్ల, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఐఈడీ(ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్) పేలి ఐదుగురు జవాన్లకు గాయాలయ్యాయి. జిల్లాలోని ఊసూరు బ్లాక్‌లోని తర్రెం-గుండం ప్రాంతంలో ఆదివారం ఉదయం సీఆర్‌పీఎఫ్ జవాన్ల బృందం తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీపై కాలువేయడంతో అది పేలి ఐదుగురు జవాన్లకు గాయాలయ్యాయి. తర్రెం పోలీసుస్టేషన్ పరిధిలోని చిన్న గెల్లూరు బేస్ క్యాంపు నుంచి భద్రతాబలగాల బృందం ఆర్‌వోపీ చేస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన జవాన్లకు ప్రాథమిక చికిత్సలు అందించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనను ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు.

గాయపడిన జవాన్లు

ఖమ్మం సర్వజనాసుపత్రిలో వాస్క్యులర్ కేంద్రం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం సర్వజనాసుపత్రిలో వాస్క్యులర్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూత్రపిండాల వ్యాధిగ్రస్థుల కోసం రాష్ట్రంలో రెండు జిల్లాల్లో ఈ తరహా కేంద్రాలను నెలకొల్పేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ఖమ్మం ఆస్పత్రి కూడా ఉండటంతో డయాలసిస్ రోగులకు మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్పత్రిలో ప్రస్తుతం 22 పడకలతో కూడిన డయాలసిస్ కేంద్రం ఉంది. వాస్క్యులర్ కేంద్రం ఏర్పాటు నేపథ్యంలో రక్తశుద్ధి యంత్రాల సంఖ్య మరింత పెరగనుంది. డయాలసిస్ సందర్భంలో వాస్క్యులర్ కేంద్రం కీలకం. రక్తశుద్ధి చేయాల్సి వచ్చినప్పుడు డయాలసిస్ యాక్సస్ పాయింట్ ఏర్పాటుకు వాస్క్యులర్ సర్జరీ చేస్తారు. ఇది రక్త ప్రవాహాన్ని నివారించడానికి ఉపయోగపడుతుంది. చికిత్స సమయంలో ద్రవం తొలగింపు, ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌లో మార్పులకు ప్రతిస్పందనగా సర్దుబాటు చేస్తుంది. ఈ సర్జరీ కోసం రోగులు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే కేంద్రం ఏర్పాటైతే రానున్న కాలంలో బాధితులకు ఊరట లభిస్తుంది.

కవి రమేశ్‌కు 'అక్కినేని' బహుమతి

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, యువ కళావాహిని, సాహితీ కిరణం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకల్లో భాగంగా ఇటీవల రాష్ట్ర స్థాయి కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఖమ్మానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కవి కటుకోర్ముల రమేశ్ రాసిన 'స్థిత ప్రజ్ఞుడు' కవితకు ప్రథమ బహుమతి దక్కింది. హైదరాబాద్ రవీంద్రభారతి సమావేశంలో ఆదివారం జరిగిన అక్కినేని కవిత-2024 కార్యక్రమంలో ఏపీ శాసన సభ్యుడు కె.రఘురామ కృష్ణంరాజు, అక్కినేని నాటక పరిషత్ అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు చేతుల మీదుగా రమేశ్ బహుమతిని అందుకున్నారు. అనంతరం అతిథులు, ప్రముఖ సాహితీవేత్తలు ఓలేటి పార్వతీశం, పొత్తూరి సుబ్బారావు, ఎస్వీ. రామారావు, జి.వల్లీశ్వర్ కవి రమేశ్‌కు శాలువా కప్పి జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

బహుమతి అందుకుంటున్న కవి కటుకోర్ముల రమేశ్

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

కూసుమంచి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అదే బ్యాచ్ కానిస్టేబుల్స్ చేయూత అందించారు. మండలంలోని రావిచెట్టు తండాకు చెందిన కానిస్టేబుల్ బానోతు కోటేశ్వరరావు (2003 బ్యాచ్) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. అతని బ్యాచ్‌కు చెందిన సివిల్, ఏఆర్ కానిస్టేబుళ్లు రూ.2.4 లక్షలు సమకూర్చి ఆదివారం మృతుని భార్య, కుమార్తెకు చెక్కు రూపంలో అందించారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, తోటి సిబ్బంది ఎం.గజేంద్ర, బి.మల్లేష్, ఎం.శ్రీను, హరికృష్ణ, హుస్సేన్, విజయ్, రామయ్య, ఫకీరా తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు సతీమణి, కుమార్తెకు చెక్కు ఇస్తున్న కానిస్టేబుళ్లు

3న అథ్లెటిక్స్ ఎంపికలు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 3న ఖమ్మం పటేల్ స్టేడియంలో ట్రైయథ్లాన్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, షఫీ తెలిపారు. అండర్ 14, 16, 18, 20 వయసుల క్రీడాకారులు ఉదయం 9 గంటలకు రావాలని కోరారు.

అలరించిన బాలు యుగళ గీతాంజలి

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఖమ్మం ఆధ్వర్యంలో ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన బాలు యుగళ గీతాంజలి 'గువ్వా.. గోరింకతో..' కార్యక్రమం వీక్షకులను అలరించింది. తొలుత ప్రముఖ హాస్యనటుడు మొగిలి గుణకర్ ఆధ్వర్యంలో అతిథులు, నిర్వాహకులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చలనచిత్రాల్లో పాడిన అలనాటి మధుర గీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించి ఆకట్టుకున్నారు. అనంతరం అతిథులు, గాయకులను నిర్వాహకులు శాలువా కప్పి జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు మొగిలి గుణకర్, భక్తిగీతాల గాయకుడు నాగసాయి, గాయకులు ఎస్వీ.రమణ, ఆకుల గణపతిరాజు, ఆరేపల్లి పున్నయ్య, వీవీ.రెడ్డి, వంజా మాలతి, కీర్తన, స్వప్న, కీర్తి, రమేశ్‌బాబు, మురళీకృష్ణ, శ్రీలత, కావేరి తదితరులు పాల్గొన్నారు.

గీతాలు ఆలపిస్తున్న గాయకులు

ఖమ్మం సర్వజనాసుపత్రిలో వాస్క్యులర్ కేంద్రం

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం సర్వజనాసుపత్రిలో వాస్క్యులర్ కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మూత్రపిండాల వ్యాధిగ్రస్థుల కోసం రాష్ట్రంలో రెండు జిల్లాల్లో ఈ తరహా కేంద్రాలను నెలకొల్పేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. అందులో ఖమ్మం ఆస్పత్రి కూడా ఉండటంతో డయాలసిస్ రోగులకు మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్పత్రిలో ప్రస్తుతం 22 పడకలతో కూడిన డయాలసిస్ కేంద్రం ఉంది. వాస్క్యులర్ కేంద్రం ఏర్పాటు నేపథ్యంలో రక్తశుద్ధి యంత్రాల సంఖ్య మరింత పెరగనుంది. డయాలసిస్ సందర్భంలో వాస్క్యులర్ కేంద్రం కీలకం. రక్తశుద్ధి చేయాల్సి వచ్చినప్పుడు డయాలసిస్ యాక్సస్ పాయింట్ ఏర్పాటుకు వాస్క్యులర్ సర్జరీ చేస్తారు. ఇది రక్త ప్రవాహాన్ని నివారించడానికి ఉపయోగపడుతుంది. చికిత్స సమయంలో ద్రవం తొలగింపు, ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌లో మార్పులకు ప్రతిస్పందనగా సర్దుబాటు చేస్తుంది. ఈ సర్జరీ కోసం రోగులు హైదరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడే కేంద్రం ఏర్పాటైతే రానున్న కాలంలో బాధితులకు ఊరట లభిస్తుంది.

EENADU eClassifieds

BUSINESS SERVICES | JOBS

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోలసేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

REAL ESTATE

HOUSE FOR SALE

ఖమ్మం పట్టణంలో శాంతినగర్, మిషన్ హాస్పిటల్ ఎదురుగా 500 గజాల విస్తీర్ణంలో, 250 గజాల ఇల్లు, 250 గజాల ఖాళీ స్థలంతో అమ్మబడును. Cell No: 7981828101.

PLOT FOR SALE

ఖమ్మంలో DTCP & RERA అప్రూవల్స్‌తో క్షేత్ర ధర్మస్థలి, ప్రణామం, గోల్డెన్ నిటి, సీతారామం వెంచర్స్‌లో ప్లాట్స్ కలవు. A.నవీన్‌రెడ్డి, సెలఃన 9959872364.

దసరా ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్, హైదరాబాద్‌లో HMDA & DTCP ప్రాజెక్ట్స్ అన్ని డెవలప్‌మెంట్స్, లోన్స్‌తో విజయవాడ, సాగర్, శ్రీశైలం హైవేలలో ప్లాట్లు. Ph: 9154102338

ఖమ్మంలోని కార్పొరేట్ ఆఫీస్ నందు ఆకౌంటెంట్స్-4, క్యాషియర్స్-2, రిసెప్షనిస్ట్-2 టెలికాలర్స్-5, Front Office-2, కలెక్షన్- 4, మార్కెటింగ్- 4 కావలెను. ఖమ్మం. సెలఃన 9490791669.

ఖమ్మం, వైరెండు 'X' రోడ్, సమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. Pharma'D' పూర్తి అయినవారు కావలెను. సంప్ర (9 AM to 5 PM). Cell: 6309889361.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భోజనం Hyd. 9182260297.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు నగదుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మానవీయం

మాయదారి రోగం.. పేద బతుకు ఆగం

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే

దంపతులకు మూత్రపిండాల సమస్య
చదువులు మానేసి కూలీకెళ్తున్న కుమార్తెలు

అప్పటివరకు ఉన్నంతలో హాయిగా సాగిపోతున్న జీవితంలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. అది మొదలు దెబ్బమీద దెబ్బపడుతూ చివరకు ఇంటి పోషణే వారికి భారమైంది. కుటుంబ పెద్ద దిక్కు, అతని భార్య.. ఇద్దరూ అనారోగ్యం బారిన పడటంతో ఇప్పుడు వారి ఇద్దరి ఆడపిల్లలు చదువు మానేసి కూలీపనులకు వెళ్తున్నారు.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని జల్లేపల్లికి చెందిన దార మల్సూరు, రమణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. మల్సూరు ఆటో నడుపుతూ, రమణ ఇంట్లోనే టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. రెండేళ్ల క్రితం మల్సూరు తీవ్ర కడుపు నొప్పితో ఇబ్బంది పడుతుండగా అతణ్ని ఆసుపత్రిలో చేర్పించారు. కిడ్నీ పనిచేయటం లేదని వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్దాసుపత్రులకు వెళ్లారు. దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. అతని రెండో కిడ్నీ కూడా పాడైపోవటంతో డయాలసిస్ తప్పనిసరి అయింది. ప్రారంభంలో హైదరాబాద్‌లో డయాలసిస్ చేయించుకున్న మల్సూరు ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖర్చుల కోసం తన ఆటోను కూడా అమ్మేశాడు. భర్త పనిచేసే పరిస్థితి లేకపోవటంతో టైలరింగ్ చేసే రమణపై కుటుంబ భారం పడింది. 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు' కొన్ని నెలల క్రితం ఆమె కూడా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు తనకూ ఓ కిడ్నీ పాడైపోయిందని, మందులు వాడాలని సూచించారు. ప్రైవేటు వైద్యం చేయించుకునే స్థోమత లేక భర్తతో కలిసి ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స పొందుతోంది. వైద్యుల సూచన మేరకు రమణ కుట్టు మిషన్ పని కూడా ఆపేసింది.

పూట గడిచే దారిలేక..

మల్సూరు దంపతుల పెద్ద కూతురు బీటెక్, చిన్న కూతురు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న క్రమంలో తల్లిదండ్రులిద్దరూ పనిచేసే పరిస్థితి లేకపోవటంతో ఈ ఏడాది జనవరిలో మధ్యలోనే చదువు మానేశారు. ఇల్లు గడిచేందుకు అక్కాచెల్లెలిద్దరూ ప్రస్తుతం కూలీ పనులకు వెళ్తున్నారు. మల్సూరు దంపతులకు మందులు, రానుపోను ఖర్చులకు రూ.2,500- 3వేలు ఖర్చవుతున్నాయి. కనీసం పింఛను వచ్చే అవకాశం లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. కుటుంబ పోషణ నిమిత్తం తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, కుమార్తెల చదువులకు సహకారం అందించాలని దంపతులు కోరుతున్నారు. దాతలు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 9394450050

తన ఇద్దరు ఆ

సత్తుపల్లి

•సత్తుపల్లి •మధిర • వైరా

అథ్లెటిక్స్‌లో ప్రతిభ

ఈశ్వర్, శరణ్య

పరుగు పందెంలో బి.హనీ

చింతకాని, న్యూస్‌టుడే: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి పాఠశాల క్రీడల్లో కొదుమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. 1500 మీటర్ల పరుగు పందెంలో (అండర్-17) తొమ్మిదో తరగతి విద్యార్థి డి.ఈశ్వర్, అండర్-14 లాంగ్‌జంప్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థి సత్తా చాటారు.

మధిర, న్యూస్‌టుడే: అథ్లెటిక్స్ పోటీల్లో మధిరకు చెందిన బి.హనీ 800 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించింది. హనీ మధిర స్విమ్మర్స్ అసోసియేషన్‌లో సభ్యురాలు.

రగ్బీ శిక్షణ శిబిరం ప్రారంభం

ముదిగొండ, న్యూస్‌టుడే: రగ్బీ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తలక్ష్మీపురంలో నిర్వహిస్తున్న రగ్బీ శిక్షణ శిబిరాన్ని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాల, బాలికలకు రగ్బీ ఆటపై మూడు రోజులు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో సంభాని మాట్లాడుతూ రగ్బీలో విద్యార్థులు రాణించాలన్నారు. రగ్బీ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ వాకదాని కన్నయ్య, అధ్యక్ష, కార్యదర్శులు సామినేని తిరపయ్య, రమునాయక్ పాల్గొన్నారు.

శిక్షణ శిబిరం ప్రారంభిస్తున్న సంభాని చంద్రశేఖర్

కందుకూరుకు ప్రాయశ్చిత్త పాదయాత్ర

వేంసూరు, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ ప్రసాదం కల్తీ జరిగిందంటూ సత్తుపల్లి మండలం కిష్టాపురం శ్రీరామాలయం, ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఆదివారం ప్రాయశ్చిత్తంగా పాదయాత్ర నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు పొన్నగంటి నాగేశ్వరరావు, వేముల సుధాకర్, దేవరపల్లి రాధాబాబు, నాయుడు రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

రెండు రాష్ట్రాల వారధి.. ఎన్నడు పూర్తయ్యేది?

మధిర, న్యూస్‌టుడే

ఇల్లూరు-కొణతమాత్మకూరు మధ్య అసంపూర్తిగా వంతెన పనులు

రెండు తెలుగు రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న రహదారి అది. వానాకాలం వస్తే ఈ మార్గంలో కొండవాగు ప్రవహించి రాకపోకలు నిలిచిపోతున్నాయి. కొన్నేళ్ల క్రితం ట్రాక్టర్‌పై వస్తున్న ఓ వ్యక్తి వాహనం సహా వరద ఉద్ధృతికి కొట్టుకుపోయి మృతిచెందాడు. ఈ నేపథ్యంలో రెండేళ్ల క్రితం వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణ పనులు కొద్ది రోజులుగా నిలిచిపోయాయి.

మధిర మండలంలోని ఇల్లూరు - ఏపీలోని కొణతమాత్మకూరు నడుమ కొండవాగు ప్రవహిస్తుంది. రెండు రాష్ట్రాలకు చెందిన దాదాపు 40 గ్రామాల ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. రాయపట్నం, మహదేవపురం, ఇల్లూరు, మధిర, ఇల్లెందుల పాడు, మడుపల్లి తదితర గ్రామాల ప్రజలు ఎక్కువగా వినియోగిస్తారు. రెండు వైపులా పంట పొలాలుండటంతో రైతులకు ఎంతో ఉపయుక్త మార్గం. గట్టిగా వర్షం వస్తే ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల వర్షాలకు మూడు రోజులపాటు రహదారి మూతపడింది. రెండేళ్ల క్రితం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు చేశారు. తొలుత పనుల ప్రారంభంలో జాప్యం జరిగింది. అధికారుల సూచనతో గుత్తేదారు వేగిరం చేశారు. హైలెవల్ బ్రిడ్జి పనులు గత ఫిబ్రవరి వరకూ వర్షాలేదనిపించే రీతిలో సాగాయి. వెంట్ల ఏర్పాటు అనంతరం స్లాబు నిర్మించాలి. ఇరువైపులా అప్రోచ్ రోడ్డు ఏర్పాటు చేయాలి. ఈ క్రమంలో నెలలుగా పనులు నిలిచిపోయాయి. బిల్లుల చెల్లింపులో జాప్యంతోనే ఈ పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

> 'నెల రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నాలుగైదు రోజులపాటు రహదారిలో రాకపోకలు నిలిచిపోయాయి. రైతులకు పంట పొలాలను చూసుకునే వీలే లేకుండాపోయింది. వేగంగా పనులు పూర్తి చేయాలి.
> – జవ్వాజి రంగారావు, ఇల్లూరు
>
> 'ఇల్లూరు - కొణతమాత్మకూరు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు కొన్ని నెలల క్రితం నిలిచిపోయాయి. కొద్ది రోజుల్లో గుత్తేదారుకు బిల్లు అందే అవకాశం ఉంది. ఆ వెంటనే పనులు పూర్తి చేస్తాం.'
> - రాంబాబు, ర.భ. ఏఈ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
సత్తుపల్లి : 93922 39905
మధిర : 98668 05652
వైరా : 76619 46938

స్థానికులు: పేరువంచ గ్రామం ఎస్టీఆర్ కాలనీ తూర్పు బజారులో పిచ్చిచెట్లు పెరిగి దారి మూసుకుపోయింది.
సురేష్‌బాబు, ఎంపీవో: పిచ్చిమొక్కలు తొలగించి, రోడ్డు శుభ్రం చేస్తాం.
– కల్లూరు, న్యూస్‌టుడే

కేవీవీ ప్రసాద్: 12వ వార్డులోని ద్వారకాపురి కాలనీ రోడ్ నం.7లో పూర్తి స్థాయిలో డ్రైనేజీ లేక వ్యర్థాలు ఖాళీ స్థలాల్లోకి చేరుతూ పందులు, దోమలకు ఆవాసంగా మారుతున్నాయి.
ఎం.రవిబాబు, కమిషనర్: డ్రైనేజీ నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించాం. గుత్తేదారులు ముందుకు రాలేదు. రీటెండర్ వేసి సమస్య పరిష్కరిస్తాం. – సత్తుపల్లి, న్యూస్‌టుడే

వీఎం బంజర్‌లోని హనుమాన్ వీధిలో నీరు నిల్వ ఉండి స్థానికులు ఇబ్బందులు పడుతుండటంతో మేమున్నాం.. మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. కార్యదర్శి రవిప్రసాద్ పంచాయతీ సిబ్బంది సహకారంతో కాలువ ఏర్పాటు చేసి నీటిని తొలగించారు. – పెనుబల్లి, న్యూస్‌టుడే

ఏపీబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా రాంకిశోర్

కారేపల్లి, న్యూస్‌టుడే: ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ (ఏఐబీఎస్ఎస్) జిల్లా అధ్యక్షుడిగా భాగ్యనగర్‌తండాకు చెందిన భూక్యా రాంకిశోర్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రాజు చేతుల మీదుగా ఖమ్మంలో ఆదివారం నియామక పత్రం అందుకున్నారు.

బల్ల అందజేత

వైరా, న్యూస్‌టుడే: స్థానిక వేద పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుతుంబాక ఇంద్రాణి సాయంతో ఇనుప బల్లను ఆదివారం అందించారు. క్లబ్ అధ్యక్షుడు చింతలపుడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేశ్, నాగేశ్వరరావు, సీత పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

ఎర్రుపాలెం: సఖినవీడు గ్రామానికి చెందిన వెల్లంకి మణి ఇటీవల అనారోగ్యం బారినపడ్డారు. నవతరం సంఘం బాధ్యులు ఆదివారం బాధితురాలికి రూ.22వేల నగదు సాయం చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.లోకేష్, ఎం.రమేష్, డి.సామేలు, కె.ప్రభాకర్, రత్నాకర్, క్రిస్టఫర్, సురేష్ పాల్గొన్నారు.

పెదమండవ రైతులకు రూ.11.25 లక్షలు మంజూరు

పత్సవాయి, న్యూస్‌టుడే: పోలంపల్లి డ్యాం వద్ద భూములు కోతకు గురైన బాధిత రైతులకు ఏపీ ప్రభుత్వం రూ.11.25 లక్షలు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ఆనకట్ట 2012లో వరదలకు తెగిపోవటంతో పంట నష్టపోయామని ముదిగొండ మండలం పెదమండవకు చెందిన రైతులు నష్టపరిహారం కోరారు. 18మంది రైతుల 7.2 ఎకరాలకు రూ.11,25,000 మంజూరు చేస్తూ జీవో జారీ చేశారు.

రహదారికి కోతలు

మండల పరిధిలోని మాటూరు విద్యానగర్ నుంచి మాటూరు వెళ్లే మార్గంలో రహదారి, అప్రోచ్ రోడ్డు ఇటీవల వర్షాలకు కోతలకు గురైంది. దీంతో మాటూరు, మాటూరుపేట, నాగవరప్పాడు, సిద్ధినేనిగూడెం గ్రామాలకు రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ర.భ. ఏఈ రాంబాబు మాట్లాడుతూ త్వరలో మరమ్మతులు చేయిస్తామన్నారు.

- మధిర గ్రామీణం, న్యూస్‌టుడే

పచ్చదనంపై వేటు..

చెన్నూరు, తెలగవరం గ్రామాల పరిధిలో రహదారి పక్కన ఏపుగా పెరిగిన చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి మోడులుగా మారుస్తున్నారు. అయిదేళ్ల క్రితం అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటిన మొక్కలను రెండేళ్ల తరువాత పంచాయతీలకు అప్పగించారు. చెట్లుగా మారి సేదదీరుస్తున్న వాటిని మోడుగా మార్చటంపై స్థానికులు ఎంపీడీవో చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఘటనపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.
కల్లూరు, న్యూస్‌టుడే

ప్రమాదం.. పట్టించుకోండి

ఎర్రుపాలెం-రేమిడిచర్ల రహదారిలో వరద ప్రభావంతో కల్వర్టు వద్ద, కొన్ని చోట్ల సైడబరమ్స్ కొట్టుకుపోయాయి. రాత్రి వేళ ప్రయాణికులు ఇది గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. గ్రావెల్‌తో నింపి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ ఏఈ రాజేష్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా త్వరలో మరమ్మతులు చేపడతామన్నారు.
– ఎర్రుపాలెం, న్యూస్‌టుడే

గ్రీన్‌ఫీల్డ్ వాహనాలను అడ్డుకున్న రైతులు

కల్లూరు, న్యూస్‌టుడే: పెదకోరుకొండిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించిన వాహనాలను రైతులు అడ్డుకుని ఆందోళన నిర్వహించారు. ఏడాదిగా వెన్నవెల్లి గుట్టనుంచి మట్టిని లారీల్లో రవాణా చేస్తున్నారు. లోడుతో వచ్చేటపుడు తారురోడ్డుపై, ఖాళీగా వెళ్లేటపుడు బస్వాపురం మేజర్ సాగర్ కాలువ కట్టపైనుంచి వాహనాలు వెళ్తున్నాయి. కట్టపై భారీగా గుంతలుపడి రైతుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. ఆదివారం అన్నదాతలు హైవే నిర్మాణ వాహనాలను నిలిపివేసి రహదారిని బాగు చేయించాలని డిమాండ్ చేశారు.

గోవిందు రోశమ్మకు నివాళి

తల్లాడ, న్యూస్‌టుడే: అన్నారుగూడేనికి చెందిన సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోశమ్మ దశదినకర్మకు ఆదివారం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, తల్లాడ సొసైటీ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ దిరిశాల ప్రమీల హాజరయ్యారు.

కోటమైసమ్మ జాతర ప్రచార పత్రాలు ఆవిష్కరణ

కారేపల్లి, న్యూస్‌టుడే: దసరా నేపథ్యంలో ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ ఆలయ ప్రాంగణంలో అయిదు రోజులపాటు నిర్వహించే జాతరకు సంబంధించిన ప్రచార పత్రాలను దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈవో వేణుగోపాలాచార్యులు, ఛైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఉద్యోగులు పగడాల మోహన్‌కృష్ణ, సాయి, పూజారి కైలాష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కాలనీ నిర్మించాలి

వైరా, న్యూస్‌టుడే: వైరా పురపాలకం సంఘం పరిధిలో పేదల కోసం మోడల్ కాలనీతో ఇళ్లు నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొంతు రాంబాబు పేర్కొన్నారు. బ్రాహ్మణపల్లిలో ఆదివారం సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో మాట్లాడారు. పార్టీ పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, వేల్పుల రాములు, ఏలూరి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం విద్యార్థికి డాక్టరేట్

వైరా: సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి బలరాం కృష్ణ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ అందుకున్నారు. మంజుకపూర్, అనితానాయర్ రచించిన నవలలో స్త్రీ పాత్రపై అధ్యయనం చేశారు.

బాల వికాస్ సెంటర్ ప్రారంభం

మధిర, న్యూస్‌టుడే: మధిరలోని శ్రీ సత్యసాయిసేవా సమితి వారి ఆధ్వర్యంలో నూతన బాల వికాస్ కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. కేంద్రంలో చిన్నారులకు ప్రతి ఆదివారం గంటపాటు పద్యాలు, శ్లోకాలు నేర్పిస్తారు. చెరుకుమల్లివారి వీధిలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో తరగతులు నిర్వహిస్తారని కోఆర్డినేటర్ పద్మావతి తెలిపారు.

'ఎస్సీ రిజర్వేషన్లలో వెనకడుగు ప్రసక్తే లేదు'

పెనుబల్లి, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తేలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, కొలికపోగు వెంకటేశ్వరరావు అన్నారు. వీఎం బంజర్‌లో ఆదివారం మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 7న మండల మాదిగల ఆత్మగౌరవ సమావేశం వీఎం బంజర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు పుల్లయ్య, వెంకటేశ్వరరావు, శ్రీను, వినోద్, కె.ప్రభు, పుల్లారావు, కోట ప్రసాద్ పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవోకు వినతి

ఏన్కూరు, న్యూస్‌టుడే: ఏన్కూరులో పోస్టుమెట్రిక్ వసతి గృహాన్ని మంజూరు చేయాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సింహాచలం, అధ్యాపకులు ఆదివారం ఐటీడీఏ పీవోను కలిసి వినతిపత్రం అందించారు. ఏన్కూరులో 1984లో కళాశాల ప్రారంభమైందని ఇక్కడ వసతిగృహం లేక గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు.

'స్వచ్ఛతాహీ సేవ'లో నేను సైతం..

మధిర, న్యూస్‌టుడే: స్వచ్ఛతాహీ సేవలో 'నేను సైతం' అంటూ మధిరకు చెందిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వేణుగోపాలరావు (సూరి) క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట తాను 15ఏళ్ల క్రితం నిర్మించిన బస్ షెల్టర్ పిచ్చిమొక్కలు, ఇతర వ్యర్థాలతో నిరుపయోగంగా మారింది. దీన్ని స్వయంగా శుభ్రపరిచారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం: సీపీఎం

చింతకాని, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం కృషి చేస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నాగులవంచలో ఆదివారం పార్టీ మహాసభ నిర్వహించారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. నాగులవంచ గ్రామశాఖకు రెండు నూతన కార్యవర్గాలను ఎంపిక చేశారు. నూతన శాఖ కార్యదర్శులుగా కందరబోయిన కొండలరావు, రౌతు అప్పారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శి గోపాలరావు పాల్గొన్నారు.

బోనకల్లు, న్యూస్‌టుడే: భాజపా పాలిత రాష్ట్రాల్లో, దేశంలో మహిళలపై రోజురోజుకూ దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ ఆరోపించారు. గోవిందాపురం(ఎల్) గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఐద్వా మండల మహాసభలో మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. సంఘం జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, బండి పద్మ, కొమ్ము కమలమ్మ పాల్గొన్నారు. అనంతరం ఐద్వా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కేతినేని ఇందు, కార్యదర్శిగా జొన్నలగడ్డ సునీత ఎన్నికయ్యారు.

చింతకాని: నాగులవంచలో మాట్లాడుతున్న పొన్నం

అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వాలి

తల్లాడ, న్యూస్‌టుడే: అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మాదినేని రమేష్ అన్నారు. ఆదివారం రెడ్డిగూడెం గ్రామసభలో మాట్లాడారు. శీలం సత్యనారాయణరెడ్డి, రామలింగేశ్వరరావు, నరేష్, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో యువకుడి ఆత్మహత్య



వేంసూరు, న్యూస్‌టుడే: మర్లపాడుకు చెందిన బాల్ద శరత్‌కుమార్(25) అనే యువకుడు హైదరాబాదులో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరంలోని చింతల్ ప్రాంతంలో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న శరత్‌కుమార్‌కు స్వగ్రామానికి చెందిన యువతితో ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహమైంది. పది రోజుల క్రితమే భార్యను కాపురానికి తీసుకెళ్లాడు. ఆదివారం ఉదయం భార్య చింతల్‌లోనే ఉంటున్న తన బంధువుల ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో శరత్‌కుమార్ తాముంటున్న గదిలోనే ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. అతని మృతికి కారణం తెలియటం లేదని బంధువులు తెలిపారు.

వెంకటాపురంలో విషాదం

వేంసూరు, న్యూస్‌టుడే: వెంకటాపురం గ్రామానికి చెందిన పాలా సతీష్‌కుమార్‌రెడ్డి శనివారం తెల్లవారుజామున చౌటుప్పల్ వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సంగతి విదితమే. హైదరాబాదులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులను చూసేందుకు స్వగ్రామం వచ్చారు. శుక్రవారం రాత్రి తిరుగు ప్రయాణంలో చౌటుప్పల్ వద్ద బస్సు ఆగిపోయింది. డ్రైవరు సూచన మేరకు సెల్‌ఫోన్ లైటు చూపించి తిరిగి బస్సు ఎక్కేముందు లారీ వస్తుందని బస్సు చాటుకు వెళ్లాడు. కంటైనర్ లారీ బస్సును ఢీకొనడంతో సతీష్‌కుమార్‌రెడ్డి అక్కడికక్కడే మృతిచెందారు. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

విజయ సంకేతం చూపుతున్న రావి నాగేశ్వరరావు, ప్యానెల్ సభ్యులు

లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా 'రావి'

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి ది లారీ, టిప్పర్ అసోసియేషన్ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. రావి నాగేశ్వరరావుతోపాటు ఆయన ప్యానెల్ గెలుపొందింది. అధ్యక్ష బరిలో నిలిచిన రావి నాగేశ్వరరావు కుర్చీ గుర్తుకు 238 ఓట్లు పోలవగా ప్రత్యర్థి ఎస్కే. దావూద్ గడియారం గుర్తుకు 148 ఓట్లు లభించాయి. రావి ప్యానెల్ నుంచి ఉపాధ్యక్షుడిగా ఎస్‌కె.ఖలీల్, కార్యదర్శిగా కొండపల్లి రమేశ్‌రెడ్డి, ఉపకార్యదర్శిగా పాలకుర్తి దాసు, కోశాధికారిగా ఎస్‌కె.మౌలాలీలు గెలుపొందారు. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లు, క్లీనర్లు రింగ్ సెంటర్‌లో బాణసంచా కాల్చారు.

పీఆర్టీయూ నాయకునికి వీరామర్శ

కల్లూరు, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ పీఆర్టీయూ మండలశాఖ అధ్యక్షుడు పాకాల రమేష్‌ను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ రఘు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కట్టా అజయ్‌కుమార్, భారాస మండల అధ్యక్షుడు పాలెపు రామారావు పాల్గొన్నారు.

రెండు పడక గదుల ఇళ్ల పరిశీలన

ఏన్కూరు, న్యూస్‌టుడే: తిమ్మారావుపేటలో అసంపూర్తిగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను పంచాయతీరాజ్ డీఈ కరుణాకర్‌రెడ్డి, ఏఈ అనూషలు ఆదివారం పరిశీలించారు. నిధుల అంచనా వేసి నివేదికను కలెక్టర్ అందిస్తామని తెలిపారు.

మృతదేహంతో ఆందోళన

మధిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాయపట్నం గ్రామానికి చెందిన కంపసాటి కృష్ణ (32) శనివారం హైదరాబాద్‌లో ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందిన విషయం విదితమే. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కుటుంబ సభ్యులకు తెలియకుండా జామీన్ కోసం కొండను తీసుకెళ్లారని ఆరోపిస్తూ మృత దేహాన్ని అంబులెన్స్‌లో ఉంచి సదరు వ్యక్తి ఇంటి ఎదుట ఆందోళన చేశారు. గురువారం తమ తీసుకెళ్లి, చరవాణిలో శనివారం మృతి చెందిన సమాచారం అందించారన్నారు. తన భర్త మృతిపై అనుమానాలున్నాయని కృష్ణ భార్య పుష్ప ఆరోపించారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మధు, ఎస్సై సంధ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

ఆందోళన నిర్వహిస్తున్న బంధువులు

పాసుపోర్ట్ పోయినది

నేను అనగా యరమల కృష్ణారెడ్డి, S/o. రామకోటారెడ్డి (లేటు), ఎర్రుపాలెం (మం॥), భీమవరం గ్రామ నివాసితుడను. మేము పాత ఇంటి నుండి కొత్తగా నిర్మించిన ఇంటిలోకి ఇంటి సామాగ్రిని మార్చేక్రమంలో నాయొక్క పాస్‌పోర్ట్ పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు ఫోన్‌చేసి తెలియజేయగలరు.

ఇట్లు యరమల కృష్ణారెడ్డి, సెల్: 9550016315
భీమవరం గ్రామం, ఎర్రుపాలెం (మం॥)

బెరుకు.. బెరుకు

కల్లూరు, న్యూస్‌టుడే

సకాలే వరి విత్తనాలతో నష్టపోయామని రైతుల ఆవేదన

రైతు జీవితమంతా నమ్మకం పైనే ముందుకు 'సాగ'తుంది. తొలకరి జల్లులు కురవగానే ఏడాదంతా సమృద్ధిగా వానలు కురుస్తున్నాయన్న నమ్మకంతో విత్తులు జల్లుతాడు. విత్తులు ఏపుగా ఎదిగి మంచి దిగుబడిగా మారుతాయన్న విశ్వాసంతో మార్కెట్లో కొంటాడు. ఎన్ని రకాల విపత్తులు వచ్చినా కాలం కనికరించకపోతుందా అన్న ఆశతో పెట్టుబడి పెడతాడు. ఎక్కడ అంచనా తలకిందులైనా భారీగా నష్టపోయేది రైతే.

'నాలుగెకరాల్లో పంట వేశా. బెరుకులు కనిపించడంతో గ్రోమోర్ దుకాణం వారిని సంప్రదించా. వచ్చే నెల 4న అధికారులు పరిశీలనకు వస్తారని తెలిపారు.
మోదుగు రామారావు, రైతు

'పది బస్తాల విత్తనాలు కొన్నాను. కల్తీతో పంట చేతికొచ్చే సరికి ఎకరాకు 5నుంచి 10 బస్తాల దిగుబడి తగ్గిపోతుంది. రూ.లక్ష నష్టం వచ్చే అవకాశం ఉంది.
- తాళ్లూరి శ్రీను, పెదకోరుకొండి

☆ 'రైతుల నుంచి ఫిర్యాదు తీసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం.' - రూప, ఏఓ.

ఇదీ విషయం..

కల్లూరు పట్టణం, పెదకోరుకొండి గ్రామంలో గ్రోమోర్ కంపెనీకి చెందిన 5204 రకం వరి విత్తనాలను (లాట్ నం. 124) ఖరీఫ్ సాగు ఆరంభంలో 72మంది రైతులు కొనుగోలు చేశారు. 30 కిలోల బస్తాకు రూ.1460 చొప్పున వెచ్చించి మొత్తం 111 బస్తాలు కొన్నారు. ఈ విత్తనాలను పెదకోరుకొండి, చంద్రుగొండ, బోడిమల్లె, రాళ్లబంజర తదితర గ్రామాల్లో మొత్తం 111 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు.

సమస్య ఏంటి?

నాలుగు గ్రామాల్లో రోజుల వ్యవధిలో విత్తనాలు జల్లారు. 111 ఎకరాల్లో ఇప్పటికే 40 ఎకరాల్లో వరి చిరుపొట్ట దశకు చేరింది. వాటిల్లో చాలాచోట్ల కేపీలు(బెరుకులు) రావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలంలో 25శాతం బెరుకులే కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే తరుణంలో పనికిరాకుండా పోతుందని, ప్రభుత్వమే న్యాయం చేయాలని కోరుతున్నారు. మిగిలిన పొలాలూ చిరు పొట్టదశకు చేరితే బెరుకులు కనిపిస్తాయేమోనని ఆందోళన చెందుతున్నారు.

(c) eenadu

ఖమ్మం

• ఖమ్మం • పాలేరు

క్రీడా స్ఫూర్తితో విధుల్లో రాణించాలి: సీపీ

భానాపురం హవేలి, న్యూస్‌టుడే: గెలుపు, ఓటములు సమానంగా స్వీకరించి క్రీడాల్లో బృందంగా చూపిన స్ఫూర్తితో విధుల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఖమ్మం సీపీ సునీల్ దత్ అన్నారు. ఖమ్మం సిటీ పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ కానిస్టేబుల్‌లకు రెండు రోజులుగా క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ట్రోఫీలు, పతకాలు అందజేశారు. సీటీసీ ప్రిన్సిపల్, డీసీపీ ఆడ్మిన్ నరేశ్‌కుమార్, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఏసీపీలు రవి, సాంబరాజు, అప్పలనాయుడు, మీరా పాల్గొన్నారు.

'మతం పేరుతో చిచ్చుపెడుతున్న భాజపా'

సభలో మాట్లాడుతున్న కల్యాణం వెంకటేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజపా మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతోందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్యాణం వెంకటేశ్వర రావు ఆరోపించారు. నగరంలోని చెరువుకట్ట బజారులో సీపీఎం 50వ డివిజన్ శాఖ మహాసభలు ఆదివారం ప్రారంభమయ్యాయి. సీనియర్ నాయకుడు భూక్యా సక్రు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. నూతన శాఖ కార్యదర్శులుగా ఎ.రాజేశ్, బి.సాగర్ ఎన్నికయ్యారు. వై.విక్రమ్, టి.విష్ణువర్ధన్, సుదర్శన్, రమేశ్, ఉపేంద్ర, ఫకీర్ సాహెబ్, ముత్తయ్య, రామారావు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఖమ్మం: 80085 52623, 93944 50199
రఘునాథపాలెం: 8008573674
పాలేరు: 97010 67081

సమస్య: నగరంలోని శ్రీశ్రీ హోటల్ పక్కవీధిలో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు వివరించారు. సమస్యను ఈఈ కృష్ణలాల్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశాల మేరకు వాటికి మరమ్మతులు చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది.

– ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నత్తనడకన విస్తరణ..

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే

నిత్యం రద్దీగా ఉండే మార్గమిది. పెద్ద సంఖ్యలో రైస్‌మిల్లులు, గ్రానైట్ పరిశ్రమలు ఈ దారిలోనే ఉన్నాయి. తీర్థాల సంగమేశ్వర ఆలయం కూడా ఈ మార్గంలోనే ఉంది. ఏటా శివరాత్రి సమయంలో జాతరకు వేలాది మంది భక్తులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎంతో ప్రాధాన్యం ఉన్న అలాంటి రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి.

గ్రామీణ మండలంలో పల్లెగూడెం నుంచి పాలిశెట్టిగూడెం మీదుగా మంగళగూడెం వరకు ఉన్న రహదారిని డబుల్ రోడ్డుగా మార్చేందుకు గత ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేసింది. 19 కిలోమీటర్ల పొడవున్న రహదారి విస్తరణకు అసెంబ్లీ ఎన్నికలకు ముందు నాటి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, మార్చి 13న మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పల్లెగూడెం వద్ద రెండోసారి శంకుస్థాపన చేశారు. రెండో సారి శంకుస్థాపన జరిగి ఆరు నెలలు అవుతున్నా ఇంకా పనులు ముందుకు సాగడం లేదు. గుంతలమయమైన రహదారిలో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

పల్లెగూడెం-మంగళగూడెం రహదారి

'ఇటీవల వర్షాలు కురవడంతో పనులు ముందుకు సాగలేదు. త్వరలోనే మళ్లీ ప్రారంభమవుతాయి.'
కోటేశ్వరరావు, ఏఈ.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: నేటి విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ కోరారు. నగరంలోని పలు వసతి గృహాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు వెంకటలక్ష్మీ, రాగిజి, నాయకులు శ్రీలత, పూజిత, సంధ్య, శరణ్య, మనోజ్, శభాష్‌రెడ్డి, నాగరాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 'స్త్రీల మైత్రి' పండుగ

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రఘునాథపాలెం మండల కేంద్రంలోని పరితోమా సీఎస్ఐ ప్రార్థనా మందిరంలో ఆదివారం స్త్రీల మైత్రి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. వాక్యోపదేశకురాలు అర్పిత అభిజిత్ స్త్రీల మైత్రి పండుగ విశిష్టత, ప్రాముఖ్యం వివరించారు. సమాజంలో స్త్రీల అభ్యున్నతికి జరుగుతున్న కృషి, వాక్య పరిచర్య వంటి అంశాలను తెలియజేశారు. మహిళలు ఆలపించిన క్రీస్తు గీతాలు ఆకట్టుకున్నాయి. అనంతరం క్రైస్తవ విశ్వాసులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం పాస్టర్ట్ ఫైర్మన్ గోలి జయప్రతాప్, డోర్నకల్ డయాసిస్ సభ్యుడు, మాజీ సర్పంచి రెంటాల ప్రసాద్, కార్యదర్శి ఈర్ల లలితరాజు, కోశాధికారి మురళి, స్త్రీల మైత్రి కార్యదర్శి కొనకంచి రత్నాబాయి, కోశాధికారి కోడిరెక్క కవిత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రార్థనలు చేస్తున్న సంఘ కాపరి, మహిళలు

ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్‌పై కేసు నమోదు

భానాపురం హవేలీ, న్యూస్‌టుడే: ఇంటిస్థలం రిజిస్ట్రేషన్ చేయమని అడిగిన మహిళపై దాడి చేసిన సంఘటనలో ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్, కుటుంబ సభ్యులపై రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం.. ఖమ్మం వీడీవోస్ కాలనీకి చెందిన కొమ్మినేని విజయలక్ష్మికి బోయినపల్లి లక్ష్మీనారాయణ మండల కేంద్రంలో 200 గజాల స్థలాన్ని రూ.10.5 లక్షలకు విక్రయించారు. సొమ్ములు తీసుకున్న ఆయన రిజిస్ట్రేషన్ చేయకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ నెల 16న సదరు మహిళను పాపటపల్లికి రమ్మని చెప్పడంతో ఓ వ్యక్తిని తీసుకొని ఆమె వెళ్లింది. ఆ సమయంలో లక్ష్మీనారాయణ, ఆయన భార్య శైలజ, అన్న వెంకటేశ్వర్లు, వదిన నాగమణి దాడి చేయడంతో, స్పృహ తప్పిన విజయలక్ష్మిని ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. ఆ తరువాత కోలుకున్న ఆమె ఈనెల 26 పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి'

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: బలహీనవర్గాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాను పని చేస్తానని శాసన మండలి సభ్యుడు అమీర్ అలీఖాన్ పేర్కొన్నారు. తొలిసారిగా ఖమ్మం వచ్చిన ఆయనను డీసీసీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ముస్లింలు సన్మానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు అలీఖాన్‌ను శాలువాలతో సత్కరించారు. అంతకు ముందు ముస్లింలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్‌గౌడ్, సయ్యద్ గౌస్, బీహెచ్ రబ్బానీ, అబ్దుల్ రషీద్, మిక్కిలినేని నరేందర్, గంగరాజు యాదవ్, చెన్నారావు, వాసిమ్, నాగరాజు పాల్గొన్నారు. అనంతరం మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు ఉపేంద్ర, కృష్ణారావు, భద్రునాయక్ సన్మానించారు. మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు హసన్, కార్యదర్శి జానీమియా పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్

టీపీఎఫ్ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

భానాపురం హవేలి, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం జిల్లా కమిటీ నాయకులు జిల్లా కార్యాలయంలో ఆదివారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ సంజీవరావు, జిల్లా అధ్యక్షుడు మచ్చ విద్యాసాగర్, దురుసోజు రమేశ్, చావా రమేశ్, చిర్రా రవి, డి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వార్షికోత్సవం

కామేపల్లి, న్యూస్‌టుడే: రామకృష్ణాపురంలో చార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ 30వ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. సంస్థ జెండాను అధ్యక్షుడు సామల బాబు ఎగురవేశారు. వేడుకల్లో డీసీసీబీ డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, వైద్యుడు డా.గోంగూర వెంకటేశ్వర్లు, రమేశ్, రవీందర్, రాందాస్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

అక్టోబరు 2న పంచాయతీల్లో గ్రామసభలు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: గాంధీ జయంతి అక్టోబరు 2న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్పంచులు లేకున్నా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించాల్సి ఉంటుంది.

'మండలం ఏర్పాటు చేయాలి'

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: ఎంవీపాలెం కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్, సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, భారాస, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంవీపాలెం పంచాయతీ కార్యాలయ ఆవరణలో అఖిలపక్ష నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నూతన మండలాన్ని ప్రకటించాలని తీర్మానించారు. ఆయా పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద ఆందోళన

కమాన్‌బజార్, న్యూస్‌టుడే: వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ చనిపోయిందని ఆరోపిస్తూ బంధువులు ఆందోళన చేసిన సంఘటన నగరంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం వేములపల్లికి చెందిన కుర్రాపుల సైదమ్మ(42)ను శస్త్ర చికిత్స కోసం ఆదివారం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చారు. స్కానింగ్ చేయకుండా శస్త్ర చికిత్స చేసేందుకు వైద్యులు ప్రయత్నించడంతో మహిళ మృతి చెందిందని ఆరోపిస్తూ బంధువులు నాలుగు గంటలపాటు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వచ్చి ఆందోళనకారులను శాంతిపజేశారు.

పరామర్శ: కూసుమంచి, న్యూస్‌టుడే: ఇటీవల వరదల్లో తల్లిదండ్రులను కోల్పోయిన షేక్ యూసుబ్, ఫరీఫ్‌లను శాసనమండలి సభ్యుడు అమీర్ అలీఖాన్ ఆదివారం పరామర్శించారు. ఖమ్మం పర్యటకు వెళ్తూ కూసుమంచిలో ఆగారు. బస్టాండ్ కూడలిలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు.

వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వురిమళ్ల ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం నగరంలోని మంచికంటి భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఏటా అందించే 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారాన్ని ప్రముఖ రచయిత్రి సమ్మెట ఉమాదేవికి ప్రదానం చేశారు. వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథి శ్రీకంఠ స్ఫూర్తి, కవి మువ్వా శ్రీనివాసరావు, పొత్తూరి సుబ్బారావు, సత్యాజీ, భోగోజు ఉపేందర్‌రావు, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉమాదేవికి పురస్కారం ప్రదానం చేస్తున్న నిర్వాహకులు



వరద బాధితులకు నిత్యావసర సరకులు అందిస్తున్న చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అశ్వాపురం వేణుమాధవ్, తులసి సత్యనారాయణ తదితరులు

– ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

బాధితులకు రూ.లక్ష విలువైన విద్యుత్ దీపాలు అందజేస్తున్న డా.బత్తుల జానకీరామయ్య, డా.సరోజిని దంపతులు, చిత్రంలో మేయర్ నీరజ

– భానాపురం హవేలి, న్యూస్‌టుడే

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రశాంతికి నగదు అందిస్తున్న అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు, సభ్యులు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేశారు. చలువాది వెంకట లోకేశ్ వడోదరలోని పారుల్ విశ్వవిద్యాలయంలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. విద్యా నిధి పథకం కింద లోకేశ్ చదువు నిమిత్తం తల్లి ప్రశాంతికి రూ.43,000 నగదును ఆలయ పాలకవర్గ సభ్యులు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనిల్‌కుమార్, సభ్యులు పాల్గొన్నారు.

ఫయాజుద్దీన్ సేవలు మరువలేనివి

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఖమ్మం రైల్వేస్టేషన్ రిజర్వేషన్ కార్యాలయంలో ఉద్యోగి షేక్ ఫయాజుద్దీన్ అందించిన సేవలు మరువలేనివని వక్తలు పేర్కొన్నారు. ఆయన పదవీ విరమణ సభ ఖమ్మం రైల్వేస్టేషన్‌లో ఆదివారం నిర్వహించారు. రైల్వేస్టేషన్ మేనేజర్ జీఎన్‌వీ ప్రసాద్, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎండీ జాఫర్, సీబీఎస్ఆర్ జె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫయాజుద్దీన్ దంపతులను సత్కరిస్తున్న రైల్వే అధికారులు

జాతీయ టీటీ పోటీలకు ఇద్దరి ఎంపిక

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: ఖమ్మం నగరానికి చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారులు గోర్కీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన మోహిత్‌కృష్ణ, హార్వెస్ట్ స్కూల్ క్రీడాకారిణి టి.అమృత రాష్ట్ర అండర్ 19 టీటీ జట్లలో స్థానం పదిలం చేసుకున్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లాలో రాష్ట్రస్థాయి అండర్ 19 టీటీ పోటీలు నిర్వహించగా ఇందులో పాల్గొన్న ఈ ఇద్దరు క్రీడాకారులు పతకాలు సాధించారు. బాలుర విభాగంలో మోహిత్ రజతం, బాలికల విభాగంలో అమృత కాంస్య పతకాలు గెల్చుకున్నారు. ఇక్కడి ప్రతిభ ఆధారంగా జాతీయ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్లలో వీరు చేరారు. క్రీడాకారులను, శిక్షకుడు సాంబ మూర్తిని పలువురు అభినందించారు.

బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన వెన్నెపూసల సీతారాములును గోకులకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మంలో ఆదివారం సన్మానించారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, ఎనికె జానకిరామయ్య, గంగరాజు, వలరాజు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu